ప్రత్యేకాధికారులు అంకితభావంతో పనిచేయాలి

ఈవీఎం గోడౌన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

కామారెడ్డి, ఫిబ్రవరి 5 : ప్రజల ఆదరాభిమానాలు చూరగొనేలా అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ ప్రత్యేకాధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో 526 గ్రామ పంచాయతీలకు నూతనంగా నియమించిన ప్రత్యేకాధికారులకు సర్పంచుల విధులు, బాధ్యతలు, పంచాయతీరాజ్ చట్టం 2018పై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం ప్రత్యేక అధికారులకు లభించిందని అన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. గ్రామ పంచాయతీల్లో ఈ నెల 7 నుంచి 14 వరకు ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమాలు చేపడుతున్నామని అందులో ప్రజాప్రతినిధులు, మహిళలు, యువత, ప్రజలను భాగస్వాములను చేస్తూ విజయవంతం చేయాలని కోరారు. ప్రధానంగా గ్రామాల్లో పారిశుద్ధ్యం, తడి, పొడి చెత్త తొలగింపు, మురుగు కాలువల శుభ్రం తదితర కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ నెల 15న స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో ఆదర్శంగా నిలిచిన ఉత్తమ గ్రామ పంచాయతీలను ఎంపిక చేసి సన్మానించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మను చౌదరి, జడ్పీ సీఈవో సాయాగౌడ్, డీపీవో శ్రీనివాస్, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల సామగ్రి పరిశీలన

జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోడౌన్‌ను కలెక్టర్ జితేశ్ వీ పాటిల్, అదనపు కలెక్టర్ చంద్రమోహన్, వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధుల సమక్షంలో సోమవారం తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్, ఎన్నికల సామగ్రిని పరిశీలించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరును పరిశీలించేందుకు ఈసీఐఎల్ నుంచి 9 మంది సాంకేతిక నిపుణులు జిల్లాకు చేరుకున్నారు. వీరు ఈ నెల 14 వరకు ఇక్కడే ఉండి బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్లను పరిశీలించనున్నారని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,ఎన్నికల విభాగం అధికారులు అనిల్ కుమార్, ఇందిరాప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

జనగామలో 'లగ్గం' షూటింగ్

షూటింగ్‌ను ప్రారంభిస్తున్న ప్రముఖ వ్యాపారవేత్త తిమ్మయ్యగారి వేణుగోపాల్‌రెడ్డి

బీబీపేట్, ఫిబ్రవరి 5 : మండలంలోని జనగామ గ్రామంలో సుభిషి ఎంటర్‌టైన్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న లగ్గం సినిమా షూటింగ్‌ను ప్రొడ్యూసర్, ప్రముఖ వ్యాపారవేత్త తిమ్మయ్యగారి వేణుగోపాల్‌రెడ్డి సోమవవారం ప్రారంభించారు. ఈ సినిమా ప్రజలందరికీ నచ్చేలా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రముఖ హాస్య నటుడు రాజేంద్రప్రసాద్, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ఫిర్యాదు బాక్సు

రాజంపేట్, ఫిబ్రవరి 5 : మండలం కేంద్రంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆదేశం మేరకు బస్టాండ్ సమీపంలో బీజేపీ నాయకులు సోమవారం ఫిర్యాదు బాక్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే ఫిర్యాదు బాక్సులను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. సమస్యలను లిఖితపూర్వకంగా రాసి బాక్సులో వేయాలన్నారు. వాటిని ఎమ్మెల్యే పరిశీలించి పరిష్కరిస్తారని తెలిపారు. బీజేపీ నాయకులు పిట్ల శ్రీను, గుర్రాల రాము, పిట్ల నవీన్, భాస్కర్, బాల్‌నర్సు పాల్గొన్నారు.

రేపు బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం

బాన్సువాడ టౌన్, ఫిబ్రవరి 5 : బీఆర్ఎస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం కొల్లూరు రోడ్డులోని ఎస్ఎంబీ ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని నాయకులు కోరారు.

'నూతన జాతీయ విద్యావిధానం లోపల పుట్ట'

బాన్సువాడ టౌన్, ఫిబ్రవరి 5 : ప్రస్తుతం అమలు పరుస్తున్న నూతన జాతీయ విద్యావిధానం లోపలపుట్ట అని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం ఆరోపించారు. బాన్సువాడ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన విద్యావిధానం పేరుతో పాత సంస్కృతికి స్వస్తి పలుకుతున్న కేంద్ర ప్రభుత్వం తీరు సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా నూతన విద్యావిదానాన్ని తీసుకొచ్చిందన్నారు. సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జి రాములు, సభ్యులు శ్రీకాంత్, రాజు, శ్రీధర్, రమేశ్, వంశి, బాలాజీ, సాయికుమార్ పాల్గొన్నారు.

ఎండాకాలంలో నీటి సమస్య రాకుండా చూడాలి

భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

కామారెడ్డి, ఫిబ్రవరి 5 : జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి మున్సిపల్ అధికారులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పట్టణ ప్రణాళిక, ఎండా కాలంలో నీటి సమస్య రాకుండా చూడాలని, శానిటరీ వంటి అంశాలపై అధికారులకు సూచించారు. అనంతరం జహీరాబాద్ పార్లమెంట్ కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమవేశానికి బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి తరుణ్ చుగ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి, బద్దం మహిపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు అరుణతారతో కలిసి పార్లమెంట్ ఎన్నికల గురించి చర్చించారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మీడియం గూడ్స్ వెహికిల్ ఓనర్స్ అసోసియేషన్ భవనం ప్రారంభం

జిల్లా కేంద్రంలో మీడియం గూడ్స్ వెహికిల్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనాన్ని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు బాలరాజాగౌడ్, సెక్రటరీ విఠల్‌రావు, గౌరవ అధ్యక్షుడు రాజారెడ్డి, కోశాధికారి సురేశ్, ఉపాధ్యక్షుడు హుస్సేన్, పోచాగౌడ్, సుధాకర్, సురేందర్, స్వామి, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

భిక్కనూరు, ఫిబ్రవరి 5 : మండలంలోని జంగంపల్లిలో ఉన్న లక్ష్మీనగర్ తండాలో సేవాలాల్ మహరాజ్ ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి సోమవారం భూమిపూజ చేశారు. అనంతరం తండా వాసులు ఆయనను సన్మానించారు. బీజేపీ గ్రామశాఖ అధ్యక్షుడు తిర్మల్, నాయకులు ప్రవీణ్‌గౌడ్, మోహన్‌రెడ్డి, నాగభూషణం, ప్రవీణ్, నరేందర్, రాము పాల్గొన్నారు.

విద్యార్థులకుఅవగాహన

కామారెడ్డి, ఫిబ్రవరి 5 : జిల్లా కేంద్రంలోని పీజేఆర్ స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో మల్టీ నేషనల్ కంపెనీ రిక్రూట్‌మెంట్ ట్రైనర్ యోగేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ జాబ్ ప్లేస్‌మెంట్‌పై సోమవారం అవగాహన కల్పించారు. ఉద్యోగం ఎలా పొందాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గురువేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

దోమకొండ గురుకులంలో..

దోమకొండ, ఫిబ్రవరి 5: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మోటివేషనల్ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి బాబయ్య, సీడీపీవో రోచిష్మ, సిబ్బంది, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

సరుకులు అందజేత

బీబీపేట్, ఫిబ్రవరి 5 : మండలంలోని యాడారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త వడ్ల సంగమేశ్వర్ ఐదు రోజుల క్రితం ప్రమాదవశాత్తు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రైతుబంధు సమితి మాజీ మండల కన్వీనర్ నాగరాజ్‌గౌడ్ సోమవారం మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ పుట్టినరోజు సందర్భంగా బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ నాయకులతో కలిసి బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బస్వన్నపల్లిలో ఘనంగా మల్లన్న జాతర

అగ్ని గుండం దాటుతున్న భక్తులు

రాజంపేట్, ఫిబ్రవరి 5 : మండలంలోని బస్వన్నపల్లి గ్రామంలో సోమవారం మల్లన్న జాతరను సోమవారం ఘనంగా నిర్వహించారు. గొల్ల, కుర్మ యాదవ సంఘం ఆధ్వర్యంలో మల్లన్న జాతర నిర్వహించగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఉదయం నుంచే భక్తులు మల్లన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళాకారులు ఒగ్గు కథ, డోలు వాయిద్యాలతో మల్లన్నకు బోనాలను సమర్పించారు. అగ్ని గుండాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దుకాణ సముదాయాలు, చిన్నారుల కోలాహలంతో జాతర సందడిగా మారింది. గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో మల్లన్న జాతరలో పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలుశిక్ష

వినాయక్‌నగర్, ఫిబ్రవరి 5 : నగరంలోట్రాఫిక్ పోలీసులు ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వారిలో ఇద్దరు వాహనదారులకు జైలు శిక్ష విధిస్తూ నిజామాబాద్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ సయ్యద్ ఖదీర్ సోమవారం తీర్పు చెప్పారు. మద్యం తాగి వాహనం నడుపుతున్న కేసులో కామారెడ్డి జిల్లా గాంధారి మండలం చద్మల్ గ్రామానికి చెందిన సంగం శివకుమార్ ఫిబ్రవరి 2న, నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలం దత్తాపూర్ గ్రామానికి చెందిన జంగం రాజేశ్ జనవరి 16న మద్యం తాగి పట్టుబడినట్లు తెలిపారు. వీరికి ఒకొక్కరికి రెండు రోజుల పాటు జైలుశిక్ష విధిస్తూ మేజిస్ట్రేట్ తీర్పు ఇచ్చారని ట్రాఫిక్ ఏసీపీ నారాయణ తెలిపారు.

తిమ్మాపూర్ చెరువులో ఇద్దరు యువకుల గల్లంతు

గణేశ్ మృతదేహం లభ్యం

చెరువులో గాలిస్తున్న గజ ఈతగాళ్లు

నస్రుల్లాబాద్, ఫిబ్రవరి 5: బీర్కూర్ శివారులోని అంకుశ్ గని చెరువులో ఇద్దరు యువకులు సోమవారం గల్లంతవగా, ఒకరి మృతదేహం లభ్యమైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తిమ్మపూర్ గ్రామానికి చెందిన స్నేహితులు గణేశ్(16), అభిజిత్ (15) ఉదయం 7 గంటల ప్రాంతంలో ఇంటి నుంచి బయటికి వెళ్లారు. సాయంత్రం వరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు వెతకగా ఆచూకీ లభించలేదు. అంకుశ్ చెరువు వద్ద చెప్పులు, బైక్ ఉన్నట్లు ఓ యువకుడు సమా చారమిచ్చాడు. దీంతో చెరువులో గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు. గణేశ్ మృతదేహం లభ్యమైంది.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు

కామారెడ్డి, ఫిబ్రవరి 5 : పోలీసుల తీరుకు నిరసనగా న్యాయవాదులు విధులు బహిష్కరించారు. ఓ న్యాయవాదిపై అకారణంగా కేసు బనాయించినట్లు వారు ఆరోపించారు. పట్టణానికి చెందిన న్యాయవాది సింజిత్‌గౌడ్ తన సోదరుడితో కలిసి శుక్రవారం రాత్రి ఓ రెస్టారెంట్లో భోజనం కోసం వెళ్లగా, అప్పటికే అక్కడ ఉన్న కామారెడ్డి డీఎస్పీ ప్రకాశ్, కానిస్టేబుళ్లు.. న్యాయవాది వాహనాన్ని ఫొటో తీశారని తెలిపారు. ఫొటో ఎందుకు తీశారని అడిగినందుకు.. బూతులు తిడుతూ రెచ్చిపోయారని వివరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అతిమాముల శ్రీధర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి విధులు బహిష్కరించినట్లు చెప్పారు. డీఎస్పీతోపాటు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

చిన్నారులతో మాట్లాడుతున్న జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 5: నాగిరెడ్డిపేట మండలం గోపాల్‌పేటలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని స్థానిక జడ్పీటీసీ మనోహర్ రెడ్డి సోమవారం పరిశీలించారు. కేంద్రంలో ఉన్న సౌకర్యాలు, లబ్ధిదారులకు అందజేస్తున్న పౌష్టికాహారం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన కొద్దిసేపు పిల్లలతో మాట్లాడారు.

రైస్‌మిల్ మోటర్ల అపహరణ

నిజాంసాగర్, ఫిబ్రవరి 5: మండలంలోని మాగి గ్రామ శివారులో ఉన్న బాలాజీ రైస్‌మిల్‌లో ఆదివారం అర్ధరాత్రి చోరీ జరిగింది. దొంగలు మిల్లు తాళాలను ధ్వంసం చేసి ఐదు మోటర్లను ఎత్తుకెళ్లారు. అందులో ఒక మోటర్‌ను రైస్‌మిల్ వెనుక వదిలేసి మిగితావి తీసుకెళ్లారు. యజమాని కాశీనాథ్ సోమవారం ఉదయం వెళ్లి చూడగా.. తాళాలు పగులగొట్టి ఉండడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్
WANTED
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319429
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే, ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

- కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి, కలెక్టర్ జితేశ్ వీ పాటిల్
- మర్కల్ గురుకులంలో రాష్ట్రస్థాయి కల్చరల్ ఫెస్ట్ ప్రారంభం

సదాశివనగర్, ఫిబ్రవరి 5: విద్యార్థులు ఇప్పటి నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి, కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ సూచించారు. గతంలో చేసిన పొరపాట్లను సరిదిద్దుకుంటూ నిర్ణయాలు తీసుకున్నప్పుడే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. మండలంలోని మర్కల్ శివారులో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో రెండు రోజులపాటు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి వైబ్రేషన్ (కల్చరల్ ఫెస్ట్) కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీస్తే వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. పేద విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్యను అందించేందుకే ప్రభుత్వం గురుకులాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గురుకులాల్లో చదవినవారు మూలలను మర్చిపోవద్దని, ప్రతిఒక్కరూ సమాజ హితానికి పాటుపడాలన్నారు. ఇంకా చాలా మంది గురుకులాలను సద్వినియోగం చేసుకోవడంలేదని, వచ్చే ఏడాది విద్యార్థులతో కళకళలాడాలని అన్నారు. సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకుని బాలికలు చదువులో రాణించాలని, ఉన్నతస్థాయి ఉద్యోగాల్లో స్థిరపడాలన్నారు. వైబ్రేషన్ కార్యక్రమానికి రాష్ట్రంలోని అన్ని గురుకులాల విద్యార్థులు పాల్గొనడం అభినందనీయన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాధిక, వివిధ గురుకులల ప్రధానాచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైబ్రేషన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ జితేశ్ వీ పాటిల్. వేదికపై కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, వివిధ గురుకులాల ప్రిన్సిపాళ్లు

వైద్య బృందంతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో లక్ష్మణ్‌సింగ్

చెడు వ్యసనాలతోనే క్యాన్సర్: డీఎంహెచ్‌వో

రామారెడ్డి, ఫిబ్రవరి 5: ధూమపానం తదితర చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని డీఎంహెచ్‌వో లక్ష్మణ్‌సింగ్ సూచించారు. మండలంలోని మద్దికుంట గ్రామంలో జిల్లా వైద్య బృందం సోమవారం పర్యటించి క్యాన్సర్‌పై సర్వే చేసింది. అనంతరం స్థానిక హెల్త్ సబ్‌సెంటర్‌లో డీఎంహెచ్‌వో మాట్లాడారు. చెడు వ్యసనాల కారణంగా ప్రజలు క్యాన్సర్ బారిన పడుతున్నారని తెలిపారు. గ్రామానికి చెదిన ఐదుగురు గతంలో క్యాన్సర్‌తో మృతిచెందినట్లు గుర్తుచేశారు. ప్రస్తుతం మరో నలుగురు చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. గ్రామంలో ప్రతినెలా హెల్త్ క్యాంపులు నిర్వహించి క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో అన్నారం మెడికల్ ఆఫీసర్ మానస, ఎంపీటీసీ రాజేందర్, మాజీ సర్పంచ్ బొమ్మిడి రాంరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఔట్ సోర్సింగ్ కార్మికుల బకాయిలు చెల్లించాలి

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 5 : ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో పనిచేస్తున్న తమకు పెండింగ్‌లో ఉన్న పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ బకాయిలను వెంటనే చెల్లించాలని ఔట్ సోర్సింగ్ కార్మికులు కోరారు. ఈ మేరకు బీఎల్‌టీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ జీవన్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. బకాయిలు చెల్లించకపోతే జిల్లా కేంద్రంలో ధర్నా చేస్తామని హెచ్చరించారు.

అధికారులకు సన్మానం

ఎల్లారెడ్డి రూరల్/పిట్లం, ఫిబ్రవరి 5: ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎల్లారెడ్డి సీఐ రవీందర్ నాయక్, ఎస్సై బొజ్జ మహేశ్‌ను బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు జలంధర్‌రెడ్డి, ఆదిమూలం సతీశ్‌కుమార్, నాయకులు బబ్లూ, సాయిబాబా, లక్ష్మీనారాయణ, అనిల్‌నాయక్, కాశీరం పాల్గొన్నారు. బదిలీపై వెళ్తున్న విద్యుత్ శాఖ పిట్లం ఏడీ రామకృష్ణను స్థానిక అయ్యప్ప సేవాసమితి సభ్యులు సన్మానించారు.

ఏడుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

పెద్దకొడప్‌గల్, ఫిబ్రవరి 5: పక్కా సమాచారం మేరకు మండలకేంద్రంలోని పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు సోమవారం దాడి చేశారు. పేకాడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసినట్లు ఎస్సై కోనారెడ్డి తెలిపారు. వారి వద్దనుంచి రూ. 42వేల 350 నగదు, ఏడు సెల్‌ఫోన్లు, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని వివరించారు. మండలంలో ఎక్కడైనా పేకాడితే పోలీసులకు సమాచారమివ్వాలని కోరారు.

సమస్యలను త్వరగా పరిష్కరించాలి

కామారెడ్డి, ఫిబ్రవరి 5 : ప్రజావాణిలో వచ్చిన సమస్యలను త్వరగా పరిష్కరించాలని కలెక్టరేట్ ఏవో మసూర్ అహ్మద్ అన్నారు. కామారెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. భూ సమస్యలపై వచ్చే ఫిర్యాదులను రెవెన్యూ అధికారులు తక్షణమే పరిష్కరించాలన్నారు. రెవెన్యూకు 27, డీఏవోకు 1, డిస్ట్రిక్ట్ ఎంప్లాయ్‌మెంట్‌కు 5, డీఈవోకు 1, పంచాయతీ ఆఫీస్‌కు 6, ట్రైబల్‌కు 2, ఎల్క్ట్రిసిటీకి 1, ఎక్సైజ్‌కు 1, ఇరిగేషన్‌కు 1, హౌసింగ్‌కు 5, ఎల్‌డీఎంకు 1, ఎస్పీ ఆఫీస్‌కు 2, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్సుకు 1, ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్‌మెంట్ 2 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.

విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు

నిజాంసాగర్ మండల సర్వసభ్య సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే

సమావేశంలో మాట్లాడుతున్న జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు

నిజాంసాగర్, ఫిబ్రవరి 5: ప్రభుత్వ అధికారులు, సిబ్బంది విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు హెచ్చరించారు. మండల అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలన్నారు. ఎంపీపీ పట్లోల్ల జ్యోతిదుర్గారెడ్డి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా జడ్పీ చైర్‌పర్సన్ దఫేదార్ శోభతో కలిసి పాల్గొన్నారు. సమావేశంలో సర్పంచులు లేనిలోటు స్పష్టంగా కనిపిస్తుందని, వారి స్థానాల్లో బాధ్యతలు చేపట్టిన ప్రత్యేకాధికారులు.. ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యేను జడ్పీ చైర్‌పర్సన్, ఎంపీపీ, ఆశ కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ మనోహర్, సొసైటీ చైర్మన్లు నర్సింహారెడ్డి, వాజిద్‌అలీ, కల్యాణి విఠల్‌రెడ్డి, ఎంపీడీవో నాగేశ్వర్, తహసీల్దార్లు భిక్షపతి, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచుల సేవలు అభినందనీయం..

గ్రామాల్లో ఐదేండ్లపాటు సర్పంచులు అందించిన సేవలను జడ్పీ చైర్‌పర్సన్ దఫేదార్ శోభ అభినందించారు. పల్లెల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కష్టపడి పనిచేశారని, అదే స్ఫూర్తితో ప్రత్యేకాధికారులు సైతం కృషి చేయాలని సూచించారు.


జడ్పీ చైర్‌పర్సన్ దఫేదార్ శోభతో కలిసి దివ్యాంగుడికి వాహనాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు

దివ్యాంగులకు వాహనాల పంపిణీ..

మహిళ, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంజూరైన నాలుగు త్రిచక్ర వాహనాలను జడ్పీ చైర్‌పర్సన్ శోభతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. రూ.50వేల చొప్పున ఐదుగురికి మంజూరైన చెక్కులను అందజేశారు.

టాయిలెట్ల నిర్మాణ పనులు ప్రారంభం..

మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలతోపాటు ఆర్టీసీ బస్టాండ్‌లో చేపట్టనున్న టాయిలెట్లు, స్కూల్ ప్రహరీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు భూమిపూజ చేశారు. మాజీ జడ్పీటీసీ జయప్రకాశ్, మాజీ వైస్ ఎంపీపీ మల్లికార్జున్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, డిపో మేనేజర్ సరితాదేవి తదితరులు ఉన్నారు.

కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య

పిట్లం, ఫిబ్రవరి 5: మండలకేంద్రంలోని హరిజనవాడకు చెందిన రాములు (33) కుటుంబ కలహాలతో ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఎస్సై విజయ్ తెలిపారు. భార్యతో ఆదివారం రాత్రి గొడవపడిన రాములు.. సోమవారం తెల్లవారు బయటికి వెళ్లిపోయి చెట్టుకు ఉరేసుకున్నట్లు చెప్పారు. ఆయనకు ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నాడు. మృతుని తండ్రి గంగారాం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

'స్పెషల్ ఆఫీసర్లను సంప్రదించాలి'

ఎల్లారెడ్డి రూరల్, ఫిబ్రవరి 5: గ్రామాల్లో సమస్యలు ఉంటే ప్రభుత్